విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

రేషన్ కార్డుదారునికి అరకేజీ కందిపప్పు దుర్మార్గం
సీపీఐ జోనల్ కార్యదర్శి భద్రం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రేషన్ షాపుల్లో కార్డుదారునికి కేజీ కందిపప్పు ఇవ్వవలసి ఉండగా వెంకుపాలెం గ్రామంలో ఎండి ఆపరేటర్ ఇద్దరికీ ఒక కేజీ కందిపప్పు ప్యాకెట్ ఇచ్చి చెరొక అరకేజీ పంచుకో మనడం దుర్మార్గమని సీపీఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి వై.ఎన్.భద్రం, మండల కార్యదర్శి చెల్లూరు నాగరాజు తీవ్రంగా మండిపడ్డారు. కందిపప్పు కూడా కార్డుదారులకి పూర్తి స్థాయిలో అందించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని మాత్రమే కార్డుదారులకు ఇస్తూ, జగన్మోహన్ రెడ్డి తానే ఇస్తున్నట్టు బిల్డప్పులు ఇస్తున్నారన్నారు. రాష్ట్రం ఇవ్వవలసిన బియ్యం ఇవ్వకపోగా, కనీసం పప్పులు, వంటనూనె, పంచదార వంటి నిత్యావసర వస్తువులు కూడా సరఫరా చేయకపోవడం అన్యాయమన్నారు.

గ్రంథాలయానికి డక్కన్ పరిశ్రమ వితరణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని కేశవరం సమీపంలో ఉన్న డెక్కన్ ఫైన్ కెమికల్స్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధుల్లో భాగంగా పాయకరావుపేట శాఖ గ్రంథాలయానికి సుమారు లక్ష రూపాయలు విలువైన కంప్యూటర్, ప్రింటర్ అందజేసినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ తెలిపారు. ఈ మేరకు పరిశ్రమ అందజేసిన కంప్యూటర్, ప్రింటర్‌ను గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా తోట నగేష్ మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు, విద్యార్థులు ఇంటర్ నెట్‌లోని సమాచారాన్ని అవసరం మేరకు ప్రింట్ తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ పరిశ్రమ ప్రతినిధి బి. వెంకటపతి రాజు, కేశవరం మాజీ సర్పంచ్ మేడిశెట్టి రాము, గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు, పెంకే శ్రీను, ఎన్.టి. సీతారామమూర్తి, సీతారామయ్య, జోగారావు పాల్గొన్నారు.

గౌరీ కల్యాణ కళా మందిర నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని గొబ్బురు గ్రామంలో అభయాంజనేయ గౌరీ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గౌరీ కళ్యాణ కళామందిరం నిర్మాణానికి వైసిపి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ గురువారం శంకుస్థాపన చేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేపట్టారు. అనంతరం నిర్వాహకులు రత్నాకర్‌ను శాలువాతో సత్కరించారు. అభయా ంజనేయ గౌరీ సంఘం అధ్యక్షులు మళ్ల సూర్యప్రకాశరావు, కార్యదర్శి, మాజీ సర్పంచ్ బుద్ద మల్లికార్జునరావు (శ్రీను) రత్నాకర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మళ్ల మణి గోపి, మళ్ల సూర్యారావు, మళ్ల బాబు, మళ్ల సత్య నారాయణ, మళ్ల ప్రకాశరావు, ఆడారి సన్యాసినాయుడు, భీశెట్టి మహాలక్ష్మీనాయుడు, కాండ్రేగుల నాగరమేష్, పప్పల మహాలక్ష్మీనాయుడు, ఇందల రమణ, శంకర్, పచ్చికూర శ్రీను, మళ్ల రమేష్ పాల్గొన్నారు.

61వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డులో కార్పొ రేటర్ కొణతాల సుధా, వార్డు అధ్యక్షులు వాసు ఆధ్వర్యంలో మల్కాపురం మార్కెట్ రోడ్డులో సిసి రోడ్లు, డ్రైన్స్, కల్వర్ట్స్ మరమ్మత్తులు నిర్మాణానికి రూ. 19.50 లక్షలతో, మల్కాపురం ప్రైమరీ స్కూల్ బ్యాక్ సైడ్ సిసి రోడ్లు, ఎస్.డబ్ల్యు డ్రైన్స్ మరమ్మతులకు రూ. 19.85 లక్షలతో పలు పనులకు శంకుస్థాపన చేశారు. నియోజక వర్గంలో వార్డ్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎప్పుడు ముందుం టుం దన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, క్లస్టర్ ఇంచార్జ్ బోగవల్లి నాగభూషణం, 63వ వార్డ్ ఇంచార్జ్ పిలక రామ్మోహన్ రెడ్డి, వార్డ్ ఇంచార్జ్ దాడి సత్యనారాయణ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణాలు ప్రారంభం

విశాలాంధ్ర - ఆనందపురం: గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రభుత్వ నిధులతో పలు అభివృద్ధి పనులకు మండలంలో ఆనందపురం గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ చందక లక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. పొడుగుపాలెంలో భూగర్భ కాలువ, సిసి రోడ్డు, జంగాల కాలనీ రోడ్డు నిర్మాణం, ఎస్సీ బీసీ కాలనీ సిసి రోడ్డు, దొంతల వారి కల్లాలు మంచినీళ్ల గొట్టాలు, మొదలగు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, షినగం చిన్న రామారావు, చందక అప్పల స్వామి, చందక సూరిబాబు, రాంజీ, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యను పరిష్కరించిన ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు గొల్లవిల్లివాని పాలెం నియర్ సాయిసొదానగర్‌లో చెత్తతో పేరుకుపోయి ఉన్న మురుకు నీటి సమస్యను స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు పరిష్కరించి స్థానికులకు ఊరట కల్పించారు. నీరు పోయే మార్గంలో సిమెంట్ పైపులు వేయించి, దగ్గరుండి పనులు పూర్తి చేయించారు. ఎన్నో ఏళ్ళుగా ఉన్న సమస్యను పరిష్కరించినందుకు సాయి సొధానగర్ కోలని వాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ దుర్గాప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్,బొడ్డు దేముడుబాబు, కొత్తపల్లి అప్పలరాజు, సుంకర శేఖర్,కోలని ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ.రవి శంకర్ గురువారం విశాఖ నగరంలో గల కంచరపాలెం, ఆరిలోవ, ఎం.వి.పి (ఎల్ ఓ, క్రైమ్ ట్రాఫిక్)పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ఫిర్యాదుదారులతో సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరు, ఫిర్యాదులను పరిష్కరిస్తున్న విధానం క్షుణ్ణముగా తెలుసుకుని, ఫిర్యాదుదారుల సమస్యలను పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలో గల సీజ్ చేయబడిన, వినియోగంలో లేని వాహనాలు పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భనలో డీసీపీ-2 ఆనంద రెడ్డి, స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎకరాకు రూ.30 వేలు చెల్లించాలి

విశాలాంధ్ర - పరవాడ: మిచౌంగ్ కారణంగా పంటలు నష్టపోయిన బాధిత రైతులకు ఎకరాకు రూ.30 వేలు చొప్పున నష్టపరిహారం అందించాలని సీపీఎం, సీఐటీయు నాయకులు వివి రమణ, గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం పరవాడ మండలంలోని పలు గ్రామ తాల్లో పర్యటించారు. పంటలు కొన్ని చోట్ల నేలకొరగగా, మరికొన్ని చోట్ల కుప్పలు తడిసి ముద్దయ్యాయన్నారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి, ఈదురు గాలులకు వరి పంటతో పాటు ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. నష్టపోయిన పంటలకు తక్షణమే పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురపు శ్రీనివాసరావు, గెద్దం నాగేశ్వరరావు, పైలా అప్పారావు, రాజాన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన్నంగా పాకలపాడు రహదారి

విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పాకలపాడు నుండి రావణాపల్లి వెళ్లే రహదారి పెద్దపెద్ద గోతులు ఏర్పడి ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లేందుకు నరకం చూడవలసి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రాంతాల నుండి వేరే చోటకి వెళ్లాలంటే నరకాన్ని తల పించే విధంగా ఈ రహదారులు ఉన్నాయన్నారు. పాల కులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కనీస స్పందన కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పంది ంచి తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి మండలం దాకమర్రి పంచాయతీ పరిధిలో మిచౌంగ్ తుఫాన్ ఉధృత ప్రభావం కారణంగా నీటి మునిగి నష్టపోయిన పొలాలను భీమిలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దంతులూరి వెంకట శివ సూర్యనారాయణ రాజు, వాసురాజులు పరిశీలించారు. కార్యక్రమంలో భీమిలి మండల పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను, దాకమర్రి ఎంపీటీసీ చెల్లూరి నగేష్ బాబు, టి.నగరపాలెం సర్పంచ్ పొట్నూరు చంద్రశేఖర్, సచివాలయం కన్వీనర్ రాజగిరి రామచంద్రరావు రైతులు పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: కిలగాడ పంచాయితీ కొత్తూలబయలు గ్రామంలో పంచాయతీ సర్పంచ్ కె.శివశంకర్ ఆధ్వర్యములో గ్రామ సభ ఏర్పాటు చేసి 58 మంది రైతులకు జగనన్న శాశ్వత భూహక్కు డిజిటల్ పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశారు. కిలగాడ గ్రామపంచాయతీ సిగ్మెంట్ (ఎంపీటీసీ, ఎంపీపీ) అరిసెల సీతమ్మ, సర్పంచ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారం జరగని భూమి హక్కుపై పత్రాలు ఇచ్చేందుకు సీఎం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని ఆమె అన్నారు. ఎవరికైనా అర్హులై ఉండి కూడా పట్టాదారు పాస్ పుస్తకాలు గాని భూమి ఉండి కూడా పట్టాదారు పాసు పుస్తకాలు రానటువంటి వ్యక్తులు గ్రామసభలో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ భూపతి పడాల్, వీఆర్వో కేశవకుమారి, వార్డు మెంబర్ బూంజు బాబు, వైసీపీ సీనియర్ నాయకుడు జయదేవ్ పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాల్లో చేపడుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఇప్పటివరకు పెండింగులో ఉన్న దరఖాస్తులపై దృష్టి సారించాలని అదనపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎం.ఎన్.హరేంద్ర ప్రసాద్ జిల్లా జాయింట్ కలెక్టర్లను కోరారు. 10 మంది కంటే ఎక్కువ ఉన్న ఓటర్లు, వందేళ్లు నిండిన వాటిని పునః పరిశీలించి వారంలోగా ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా ఎటువంటి పెండింగ్ లేకుండా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పెండింగ్ దరఖాస్తులపై జిల్లా జాయింట్ కలెక్టర్లతో అదనపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గురువారం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో గత అక్టోబర్ 27 నుండి ఇప్పటివరకు 776 ఫారం - 8లు స్వీకరించామని, వాటిలో 705 పరిశీలించి గుర్తించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ప్రత్యేక ఉప కలెక్టర్లు, ఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్‌లో వై ఏపీ నీడ్స్ జగన్

విశాలాంధ్ర - సాగర్‌నగర్: జీవీఎంసీ 8వ వార్డు పరిధి సుభాష్ నగర్ 85వ సచివాలయం దగ్గర వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిచారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు గుడ్ల పోలిరెడ్డి ఆధర్యంలో వైస్సార్సీపీ జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఉప్పులూరి గోపి, మధూ చంటి, మద్దాల వెంకట్‌రావు, గుంట బాలకృష్ణ, చక్రపాణి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

రహదారిని కబ్జా చేసిన మంత్రిపై చర్యలు తీసుకోవాలి
సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అనకాపల్లి - చోడవరం రోడ్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు ఆధ్వర్యంలో గురువారం చోడవరం రోడ్‌లో గల వర్షపు నీటిలో గుంతల్లో దిగి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి అమర్నాథ్ నియోజక వర్గంలో రోడ్లు చెరువులుగా మారిపోయి ప్రయాణికులు నిరంతరం ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖయమంత్రి బూడి ముత్యాల నాయుడు, మంత్రి అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రయాణం చేసినప్పుడు రోడ్డు కనపడలేదా అని ప్రశ్నించారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని జగన్ ప్రభుత్వం అవసరం ఎందుకో చెప్పాలని జిల్లా అధికార ప్రతినిధులను నిలదీశారు. కబ్జాల వేట, కాసుల కక్కుర్తి మీద ఉన్న శ్రద్ధ మంత్రి అమర్నాథ్‌కి ప్రజల సంక్షేమంపై లేదని విమర్శించారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ నాయకులు వియ్యపు రాజు, కోరిబిల్లి శంకర రావు, పప్పల ఈశ్వరరావు, నరాల శెట్టి సత్యనారాయణ, వియ్యపు రమణ తదితరుల పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున తక్షణ సాయం

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి మండలం భీంపోలు పంచాయతీ లువ్వ కాజ్ వే గోస్తనిలో గల్లంతైన గిరిజన కుటుంబాలకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు లక్ష రూపాయలు తక్షణ సాయం ప్రకటించారు. సహాయం మరింత పెంచేందుకు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని చెప్పారు. గోస్తని తీరంలో గల్లంతైన వారి ఆచూకీ కోసం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలతో పాటు స్థానిక రెస్క్యూ టీం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కొత్తవలస సమీపంలో గెమ్మెల లక్ష్మీ అనే మినీ అంగన్వాడీ కార్యకర్త మృతదేహం లభ్యం కాగా కాశీపట్నం గ్రామ సమీపంలో ఆటో డ్రైవర్ ఎమ్మెల్యే కుమార్ మృతదేహం లభ్యమైంది. మరో మహిళ మిరియాల కమల మృతదేహం లభ్యం కావాల్సి ఉంది. సంఘటన స్థలానికి అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు, ఎస్టి కమిషన్ మెంబర్ కోర్ర రామలక్ష్మి దంపతులు, ఎంపీపీ శెట్టి నీలవేణి చేరుకుని బాధిత కుటుంబీకులతో మాట్లాడారు. ఈ మేరకు వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గాలింపు చర్యల్లో జెడ్పీటీసీ దీసరి గంగరాజు, అరకులోయ వైసీపీ నాయకులు పాంగి చిన్నారావు, కమిడి అశోక్, శెట్టి గంగాధర్ స్వామి, వైసీపీ మండల అధ్యక్షులు రేగబోయిన స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర సూర్యనారాయణ, సర్పంచులు బిమ్మాలమ్మ, జన్ని అప్పారావు, పాగి అప్పారావు, ఎంపీటీసీ సభ్యులు తవిటి నాయుడు, అశోక్, సన్యాసిరావు, పాడి కృష్ణమూర్తి, శ్రీను, లక్ష్మణరావు గంగులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ పోస్టుల భర్తీ నోటిఫికేషన్ గడువు పొడిగించాలి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించి వైద్య ఆరోగ్యశాఖ పోస్టులు భర్తీ నోటిఫికేషన్ గడువు పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు రోజులు తుఫాను కారణంగా ఆదివాసి ప్రాంతం నలుమూ ల జనజీవనం స్తంభించి నటువంటి పరిస్థితుల్లో ఆదివాసులు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అలాంటి పరిస్థితుల్లో నిరుద్యోగ యువత జిల్లా కేంద్రానికి వచ్చి వైద్య ఆరోగ్య శాఖలో పోస్టులు అప్లై చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఉన్న స్టేట్ బ్యాంకు యూనియన్ బ్యాంకులలో డీడీలు తీసేందుకు నిరుద్యోగ యువత బ్యాంకులు చుట్టూ తిరుగుతా ఉంటే బ్యాంకుల్లో చెక్కులు లేవంటూ ఇబ్బంది పెడుతు న్నారన్నారు. అధికారులు దీన్ని దృష్టిలో పెట్టుకొని వైద్యారోగ్య శాఖ పోస్టుల నోటిఫికేషన్ తేదీలను పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.లక్ష్మణరావు, కె.నవీన్, వంతాల కృష్ణారావు ఎం.ఆమోస్, జి.అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైఎస్ జగన్ లక్ష్యం
ఎమ్మెల్యే గొల్ల బాబురావు

విశాలాంధ్ర - యస్.రాయవరం: ప్రజా సంక్షేమ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. గురువారం మండల కేంద్రం ఎస్.రాయవరంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ సచివాలయంలో గ్రామంలో అమలవుతున్న పథకాలకు సంబంధించి గోడ బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీపీ కోన లోవ లక్ష్మి, ఎంపీడీవో రామచంద్రమూర్తి, స్థానిక సర్పంచ్ భూపతి అప్పారావు, వైసీపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు అద్దేపల్లి నూకి నాయుడు, లక్కోజు ఆది మూర్తి, మండల సచివాలయ కన్వీనర్ నందీప్, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు. బంగారమ్మ పాలెం గ్రామంలో బోట్లు వరద తాకిడికి దెబ్బ తినడం కొట్టుకుపోవడంతో వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సహకార సంఘం చైర్మన్ మాతా గురునాథరావు, సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీలు రాజారావు, కోదండ రావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న అంటేనే అభివృద్ధి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: జగనన్న అంటేనే అభివృద్ధి అని, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మండల వైసిపి నాయకులు అన్నారు. మండలంలో గురువారం వెదురువాడ సచివాలయ పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు నాయకులతో కలిసి పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, జెడ్పీటీసీ లాలం రాంబాబు , కో - జెడ్పీటీసీ నర్మాల కుమార్, మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు, మండల సచివాలయ కన్వీనర్ రాజాన విజయ్, సర్పంచులు లాలం వాసు, గొర్లే నూకరాజు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పిన్నంరాజు వాసు, గ్రామ పార్టీ అధ్యక్షులు గంగూలీ శ్రీను పాల్గొన్నారు.

రూ.100 కోట్లతో గీతం పరిశోధనా కేంద్రాలు

విశాలాంధ్ర - మధురవాడ: బోధనతో పాటు పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో రూ. 100 కోట్లతో పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని తం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న గీతం కెమిస్ట్రీ రీసెర్చి కాన్ఫరెన్స్- 2023ను ఆయన ప్రారంభించారు. ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మసీ, వైద్య విభాగాల మధ్య అను సంధానంతో అంతర్విభాగ పరిశోధనలపై తాము దృష్టిసారిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన రసాయనిక శాస్త్ర వేత్తలు, పరిశోధకులు పర్యావరణ హితం కోరే విధంగా హరిత రసాయన శాస్త్ర ఉత్పత్తులను అందించాలన్నారు. కార్యక్రమంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి డైరక్టర్ ప్రొఫెసర్ జె.ఎన్.మూర్తి, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ, రసాయన విభాగాధిపతి ప్రొఫెసర్ బి.శ్రీనివాసరావు, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి, ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం ఎంపీడీవోపై ఫిర్యాదు

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం ఎంపీడీఓ ఎం.విజయ్‌కుమార్‌పై విశాఖపట్నం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్.గిరిబాబు విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు ఫిర్యాదు చేశారు. ఎంపీడీఓ ఇక్కడి పరిపాలను గాడి తప్పించి వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. మడల పరిషత్ ప్రెసిడెంట్, జెడ్పిటిసి, సర్పంచ్, ఎంపీటీసీ, కార్యకర్తలను ప్రక్కన పెట్టి తన సొంత నిర్ణయాలతో వ్యవస్థను గాడి తప్పిస్తున్నారన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు పనులు పూర్తి చేయాల్సి ఉన్నా పేమెంట్ కోసం ఎంపీడీఓ వద్దకు వెళ్తే 10 శాతం కమిషన్ ఇస్తే కానీ సంతకాలు పెట్టనని ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఎంపీడీఓకు అనుకూలంగా ఉన్న వారిని ఒకలా, అనుకూలంగా లేని వారిని మరోలా చూసి ఇబ్బం దులకు గురి చేస్తున్నారన్నారు. తక్షణమే ఎంపీడీఓపై చర్యలు తీసుకుని తక్షణమే బదిలీ చేయాలని ఫిర్యాదులో కోరారు.

ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి

విశాలాంధ్ర - కే.కోటపాడు: మండలంలోని అనేక పల్లపు గ్రామాల్లో వరి పంట పూర్తిగా నీట మునిగిందని, వారందరికీ పంట నష్టాన్ని ప్రభుత్వం అందజేయాలని సీపీఐ మండల కార్యదర్శి గొర్లే దేవుడుబాబు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ బృందం కింతాడ, సింగన్నద్రపాలెం, దాలివలస, గవరపాలెం గ్రామాల్లో తుఫానుతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. ఈ సంవత్సరం సరైన వర్షాలు లేకపోయినా రైతులు బోర్ల ద్వారా ఇతర మార్గాల ద్వారా ఎంతో పెట్టుబడి పెట్టి పండించుకున్నారని, పంట కోత సమయంలో తుఫాను బీభత్సం సర్వనాశనం చేసిందని అన్నారు. ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి ప్రతి రైతుకు నష్టపరహారం అందించాలన్నారు. అలాగే మెరక గ్రామాల్లో ఉన్న ఉద్యాన పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు నష్ట వివరాలు వెంటనే ప్రభుత్వానికి అందజేయాలని వారు కోరారు.

ఘనంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానంలో గురువారం ఆర్జిత సేవలు ఘనంగా జరిగాయి. ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ, నిత్యకల్యాణం, గరుడ సేవలు వీనుల విందుగా జరిగాయి. ఆలయ ఏఈఓ ఏడిద వీర వెంకట సూర్య భ్రమరాంబ, పర్యవేక్షకులు శ్రీనివాసు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసినట్టు కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసమూర్తి తెలిపారు.

నష్టపోయిన గిరి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - డుంబ్రిగుడ: మిచౌంగ్ తుఫాన్ ప్రభావ కారణంగా వివిధ పంటలు కోల్పోయిన గిరి రైతులను ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యుడు కే.సురేంద్ర డిమాండ్ చేశారు. మండలంలోని కంద్రుం పంచాయతీ జాకర వలస గ్రామంలో గురువారం సీపీఎం బృందం సందర్శించారు. వరి, చోళ్ళు, రాజ్‌మా, బొబ్బర్లు భస్తర్ పిక్కలతోపాటు వళ్ళ రకాల కూరగాయల పంటలు వర్షానికి నీట మునిగి పూర్తిగా పాడైపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకుడు టి.సూర్యనారాయణ, కే రామ చందర్, గిరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

10న బీచ్ రోడ్‌లో నేవీ డే వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఈనెల 10వ తేదీ ఆదివారం బీచ్ రోడ్‌లో నేవీ డే వేడుకలు నిర్వహిస్తున్నట్టు, అందులో భాగంగా ట్రాఫిక్ ఆంక్షలు ప్రజలు పాటించాలని డీసీపీ 1 శ్రీనివాస్‌రావు తెలిపారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 8, 9, 10వ తేదీల్లో నేవి రిహార్సల్స్ జరగను న్నాయని, వాటికి అనుగుణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నాయన్నారు. డ్రోన్స్, గాలిపటాలు, లైట్ ల్యాంప్‌లు బ్యాన్ చేస్తున్నామన్నారు. ఈ వేడుకలకు సుమారు 70 వేల మంది ప్రజలు వస్తారని అంచనా వేస్తున్నామని అన్నారు. 700 మంది పోలీస్ అధికారులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

సిమెంటు రహదారి నిర్మించండి

విశాలాంధ్ర - చింతపల్లి: తరతరాలుగా చింతపల్లి గ్రామస్తులందరికీ త్రాగునీటి జీవనాధారమైన పెద్ద పైపునకు వెళ్లే రహదారి పాలకుల, అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా దర్శనమిస్తుందని స్థానిక యువకుడు, వీరేంద్ర డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకుడు సుర్ల వీరేంద్ర కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వీధి వీధికి సిమెంటు రహదారుల నిర్మాణం చేపడుతున్నామని చెప్పుకునే పాలకులకు ఈ రహదారి కనిపించలేదా అని ప్రశ్నించారు. సిమ్మెంట్ రహదారి లేక మహిళలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇకనైనా ఇక్కడ సిమెంటు రహదారి నిర్మాణానికి పాలకులు, అధికారులు దృష్టి సారించాలని ఆయన కోరారు.

IN THE HONOURABLE COURT OF VII SPECIAL MAGISTRATE AT VISAKHAPATNAM
C.C.No.190/2020

Between
Smt.Challa Saraswathi ...Complainant
And
Sri Muchipalli Sankar Kumar alias Sankar ...Accused
To,
Accused:
Sri Muchipalli Sankar Kumar alias Sankar, S/o. Kondababu, C/o. Motif works, Technology Solutions, 271, 14th cross road, Stage 2 CMM Road, Eswara Layout, Indira Nagar, Bangalore, **Present address** Block No.7/s-4 JNMRUM Colony, Marikavalasa, Madhurawada, Visakhapatnam.

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF A PERSON ACCUSED

Whereas a Complaint has filed before the Hon'ble Court of VII Special Magistrate, Visakhapatnam that the Accused Sri Muchipalli Sankar Kumar, alias Sankar, S/o. Kondababu, C/o. Motif works technology solutions, 271, 14th cross road, Stage 2, CMM Road, Eswara Layout, Indira Nagar, Bangalore, present address Block No.7/s-4, JNMRUM Colony, Marikavalasa Madhurawada,Visakhapatnam has committed the offence of dishonour of cheque punishable under Sec.138 Negotiable Instruments Act and whereas Honourable Court issued NBW against the Accused and is returned unexecuted with a report by stating that his whereabouts not known and appears that intentionally concealing from arrest by the police and hence Accused held as an absconder by the Hon'ble Court.

Therefore as per the orders of the Hon'ble Court this proclamation issued u/Sec.82 Cr.P.C. against that Sri Muchipalli Sankar Kumar, S/o. M. Kondababu is required to appear before the Hon'ble Court of VII Special Magistrate, Visakhapatnam to answer the said Complaint on **21-12-2023 at 10-30 AM.**

Ch. BHASKARA RAO, Advocate
Visakhapatnam. **Cell: 9246622527**

తడిసిన ధాన్యంపై రైతులు ఆందోళన చెందొద్దు

విశాలాంధ్ర - కే.కోటపాడు: ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులెవరు అధైర్య పడవద్దు అని స్థానిక ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధలు రైతులకు భరోసా ఇచ్చారు. తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలను గురువారం అధికారులతో కలిసి వీరు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామాల్లో 668 ఎకరాల వరి పంట పూర్తిగా దెబ్బతిందని అన్నారు. 909 మంది రైతులకు నష్టం జరిగిందన్నారు. ఏ రైతు నష్టపోకూడదన్న ఉద్దేశంతో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తడిసిన ధాన్యం కొనుగోలుకు స్పష్టత ఇచ్చారని తెలిపారు. ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందుతుందని, ఇంకా ఎవరైనా పంట నష్టపోయిన రైతులు మిగిలి ఉంటే స్థానిక వ్యవసాయ శాఖ అధికారులకు తెలపాలని కోరారు. గొందు పాలెం, రొంగలి నాయుడు పాలెం,

చౌడువాడ, పైడమ్ పేట, మురుగుపాలెం గ్రామాల్లో పంట నష్ట వివరాలను ఆయా గ్రామ సచివాలయ వ్యవసాయ సిబ్బంది, ఎంపీపీ, జడ్పీటీసిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సోమశేఖర్, పార్టీ నాయకులు దాట్ల శివాజీ రాజు, వేచలపు దొరబాబు, చీపురుపల్లి అచ్చిబాబు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎకరాకు 35 వేల రూపాయలు చెల్లించాలి

విశాలాంధ్ర - చోడవరం: మిచౌంగ్ తుఫాన్ కారణంగా పంటలన్నీ నష్టపోయిన బాధిత రైతాంగానికి ఎకరాకు రూ.35 వేలు నష్ట పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఏ.పి. రైతు సంఘం ఆధ్వర్యంలో కమ్యునిస్ట్ నేతలు చోడవరం, మాడుగుల మండలంలో గురువారం పర్యటించారు. తుఫాను కారణంగా సుమారు 1500 ఎకరాలు పైగా వరి పంట పూర్తిగా నేలకొరిగిందన్నారు.

అధికారులు నిరంకుశ వైఖరితో రైతాంగం పట్ల చిన్నచూపులు సరైన విధానం కాదు అన్నారు. మూడు రోజులుగా వర్షాలు కురుస్తుంటే నేటి వరకు రెవిన్యూ అధికారులు గాని, వ్యవసాయ అధికారులు గానీ కనీసం రైతుకు జరిగిన నష్టం మీద అంచనా వేయకుండా ఆఫీసులకు పరిమితం అవుతున్నారని తెలిపారు. రైతులు చేతికి అందిన పంటను ప్రకృతి వైపరీత్యం వల్ల అందకుండా పోయిందని ఇప్పటికే పెట్టుబడులు పెట్టి అప్పుల పాలు అయిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల కార్యదర్శి సీతా బెన్నంనాయుడు, రైతు సంఘం మండల కార్యదర్శి గందవరపు సూరిబాబు, రైతు సంఘం నాయకులు పడవల రాజు రైతులు పాల్గొన్నారు.

మురికినీటి డ్రైనేజీలు నిర్మించండి మహాప్రభో!

విశాలాంధ్ర - నర్సీపట్నం: మున్సిపాలిటీలో వర్షం వస్తే చాలు శివారు ప్రాంతాల వీధులన్నీ జలమయిపోయి ఇళ్లల్లోకి మురుగునీరు రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్‌లో కోలా అప్పారావు ఇంటి సందులో ఉన్న కర్రీ నాగమణి ఇంటి వద్ద రహదారి సక్రమంగా లేకపోవడం, డ్రైనేజీలు లేకపోవడంతో వర్షం వస్తే చాలు ఇళ్లల్లోకి మురుగు నీరు చేరి నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షం నీరు అంతా ఇళ్లల్లోకి చేరి నిల్వ ఉండిపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. మురికినీటిని తోడి పారబోయడంతో తమకు ఏ వ్యాధులు ప్రబలుతాయో అని ఆందోళన చెందుతున్నామని ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని నాగమణి కోరారు. సమస్య

పరిష్కరించకపోతే స్థానికులతో కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని ఆమె అన్నారు.

2 లక్షల మెట్రిక్ టన్నుల క్రషింగ్ లక్ష్యం

విశాలాంధ్ర - చోడవరం: రాష్ట్రంలోని సహకార రంగంలో నడుస్తూ, అన్నింటా అగ్ర పథాన నిలిచిన అనకాపల్లి జిల్లా ది.చోడవరం సహకార చక్కెర కర్మాగారం (గోవాడ)లో 2023-24 సీజన్ కు గాను చెరకు గానుగాట కొరకు ఎం.డి. వి.సన్యాసి నాయుడు గురువారం ఉదయం గం. 8.32 ని.లకు పూజలు చేసి బాయిలర్ వెలిగించారు. ఈ ఏడాది 2 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు క్రషింగ్ లక్ష్యంతో గానుగాటకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. గతేడాది 2 లక్షల 21 వేల ఎం.టి. చెరకు గానుగాడినట్లు తెలియజేశారు. ఇప్పటికే ట్రయల్ రన్, రస నాణ్యత లాబ్ ప్రారంభించామన్నారు. బాయిలర్ ఫైరింగ్‌తో కో- జనరేషన్ కు స్టీమ్ తయారయి, విద్యుత్ సరఫరా ప్రారంభం అవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సి.ఈ. ప్రసాద్, సి.డి.ఒ. కె.రామం, తిరుమలరావు, రామారావు, యేదువాక శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు కె.భాస్కరరావు, ఫీల్డ్ ఇన్స్పెక్టర్‌లు ఎస్.వి.నాగేశ్వర రావు, దొర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్గశిర మాసోత్సవాలకు
పక్కా ఏర్పాట్లు చేయాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 13 నుండి 2024 జనవరి 11 వరకు జరగనున్న మార్గశిర మాసోత్సవాలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్, సమన్వయ కమిటీ చైర్మన్ కె.యస్.విశ్వనాథన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మాసోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా గత ఉత్సవాల కంటే మెరుగైన వసతులను కల్పించాలని సూచించారు. మార్గశిర మాసోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్లు, దివ్యాంగుల కొరకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, పారిశుధ్యం, వైద్య శిబిరాలు, విద్యుత్ తదితర సదుపాయాలపై సంబంధిత శాఖాధికారులతో సమీక్షిస్తూ జెసి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు ఆర్.టి.సి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని

పేర్కొన్నారు. ఈ సమావేశంలో శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం సహాయ కమీషనర్, కార్య నిర్వహణాధికారి కె.శిరీష, సహాయ కార్యనిర్వహణ అధికారి తిరుమలరావు, జి.వి.ఎం.సి అదనపు కమీషనర్ వై.శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులు, పోలీస్, జివిఎంసి, రెవెన్యూ, దేవాదాయ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌కె బీచ్‌లో నావికాదళ రిహార్సల్స్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: భారత నావికాదళం తన యుద్ధనౌకలు, జలాంతర్గాములు విమానాల యొక్క ఆకట్టుకునే కార్యాచరణ ప్రదర్శనను డిసెంబర్ 10న బీచ్‌లో ప్రదర్శించడానికి ముందుగా గురువారం బీచ్ రోడ్‌లో రిహార్సల్స్ ప్రారంభమయ్యాయి. తూర్పు నౌకాదళ కమాండ్ హెూస్ట్ చేసిన ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. మైచాంగ్ తుఫాను వల్ల కలిగే భద్రతా సమస్యలను పరిగణనలోకి తీసుకుని, ఈవెంట్ డిసెంబర్ 4 నుండి డిసెంబర్ 10 కి మార్చారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఈ కార్యక్రమానికి ప్రారంభిస్తారని అధికారలు తెలిపారు. నౌకలు, జలాంతర్గాములు, విమానాలు ప్రత్యేక దళాలతో సహా భారతీయ నావికాదళ ఆస్తుల అసాధారణ

సామర్థ్యం బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఓడలు, జలాంతర్గాములు, హెలికాప్టర్లు, వివిధ రకాల విమానాలు, మెరైన్ కమాం డోలచే అనుకరణ బీచ్ దాడులు, స్కై డైవింగ్ ఆర్ కే బీచ్‌లో ఆకర్షణీయమైన బ్యాండ్ ప్రదర్శన ద్వారా విన్యాసాలు ఉన్నాయి. ప్రదర్శన యొక్క క్లైమాక్స్ సూర్యాస్తమయం వేడుక మరియు ఎంకరేజ్ వద్ద ఉత్కంఠభరితమైన ఓడ ప్రకాశంతో గుర్తించబడుతుంది. వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్, ఈస్టర్న్నావల్ కమాండ్, నేవీ హౌస్ విశాఖపట్నంలో సాంప్రదాయ "ఎట్ హెూమ్ ఫంక్షన్"ని నిర్వహిస్తుంది. గవర్నర్‌తో పాటు పలువురు రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు, ప్రముఖులు, నౌకాదళ సిబ్బంది హాజరుకానున్నారు.

రైతులు గిట్టుబాటు ధరకు విక్రయించుకోవాలి

విశాలాంధ్ర - హుకుంపేట: గిరి రైతులు కాఫీ ఫలసాయాన్ని మంచి గిట్టు బాటు ధరకు విక్రయించాలని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టర్ అధికారి వి.అభిషేక్ సూచించారు. గురువారం ఆయన సంతరి పంచాయతీ లోచలిపుట్టు గ్రామంలో స్థానిక మండల శాఖ అధికారులతో పర్యటించి మాట్లాడారు. మూడు రోజులు కురిసిన తుఫాను ప్రభావంతో పంట నష్టాలపై ఆరా తీసారు. పంట పొలాల్లో వెళ్లి తడిచి ముద్దయిన వరిని పరిశీలించారు. కాఫీ పార్చి మెంటును గిరిజన సహకార సంస్థ ఎంత ధరకు కొనుగోలు చేస్తుందని రైతులను అడిగి తెలుసుకున్నారు. పార్చి మెంటును జిసిసి రూ.280 ధరకు కొనుగోలు చేస్తుందని రైతులు చెప్పారు. చింతపల్లి మాక్స్ సంస్థ ద్వారా

కాఫీ పళ్లను కిలో రూ.43 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. మంచి గిట్టుబాటు ధరకు విక్రయించుకుని లాభపడాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల తహశీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపిడిఓ వెంకట రావు, స్థానిక సర్పంచ్ పాడి అప్పలనాయుడు, వార్డు మెంబర్ జనీ చంద్రమ్మ, వాలంటీర్స్ జె.సత్తిబాబు, జై.రమేష్, లక్ష్మణ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని లింగాల తోట కాలనీలో ప్రజల ఎదుర్కొంటున్న మురికి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ పంచాయతి అధికారులను కోరారు. వర్షాలు, వరదలు వచ్చినప్పుడల్లా లింగాల తోట కాలనీలో వీధులన్నీ జలమయమయ్యి ఇళ్లల్లోకి వర్షం నీరు చేరుతుందని తెలిపారు. మురికి కాలువలు సక్రమంగా లేకపోవటం వలన డ్రైనేజీలు నిండి మురికి నీరు అంతా రోడ్లపైకి, ఇళ్లలోకి చేరుతుందని తెలిపారు. రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు లింగాల తోట కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన పరిశీలించారు. సమస్యను పంచాయతీ దృష్టికి తీసుకెళ్లడంతో రోడ్లపై ఉన్న మురికి, వర్షం నీరును తాత్కాలికంగా బయటకు పంపే పనులు చేపట్టారు. అయితే వర్షాలు, వరదలు వచ్చినప్పుడల్లా ఈ సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారంగా కాలువలు పూర్తి స్థాయిలో నిర్మించాలని తోట నగేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, గారా ప్రసాద్, జగతా శ్రీను, దేవాది మంగాదేవి, ఇంజరపు సూరిబాబు, పెంకె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భారతావనిలో ఆస్ట్రేలియన్ పాదయాత్ర

విశాలాంధ్ర - పెందుర్తి: ఆస్ట్రేలియాకు చెందిన జార్జి మోర్ భారతావనిలో సుదీర్ఘపాయాత్ర సాగిస్తున్నారు. జగద్గురు ఆదిశంకరాచార్య సంప్రదాయాన్ని అనుసరిస్తున్న జార్జ్ ఆదిశంకరాచార్యుల అద్వైత సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తూ భారతావనిలో పాదయాత్ర చేపట్టారు. ఈ క్రమంలో విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. పాదయాత్ర వివరాలను స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములకు వివరించి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తూ శంకర సిద్ధాంతాలను ప్రచారం చేయడమే తన యాత్ర లక్ష్యమని తెలిపారు. పూరిలో ప్రారంభమైన పాదయాత్ర కేరళ రాష్ట్రంలోని కాలడి మీదుగా చార్‌ధామ్ వరకు కొనసాగుతుందని తెలిపారు.

మొత్తం ఆరువేల కిలోమీటర్ల మేర తన పాదయాత్ర ఉంటుందని, ఆరు నెలల పాటు రోజుకి 50 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. ఆస్ట్రేలియాలోని పెర్త్ ప్రాంతానికి చెందిన జార్జి మోర్ వృత్తిరీత్యా యోగ టీచర్. యూకే, టాస్మానియా దేశాలలో పర్యటించిన ఈమె శంకరాచార్య అద్వైత సిద్ధాంతాలకు ఆకర్షితురాలై పాదయాత్రకు ఉపక్రమించారు.

గిడిజాలలో వై ఏపీ నీడ్స్ జగన్

విశాలాంధ్ర - ఆనందపురం: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాష్ట్రానికి మరల జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా గురువారం ఆనందపురం మండలంలో వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను ఆధ్వర్యంలో గిడిజాల పంచాయతీ పరిధిలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి మాట్లాడారు. అందులో భాగంగా గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో పంచాయతీలో సంక్షేమం కోసం 24 కోట్ల 81 లక్ష 6వేల రూపాయలు అందించామని అభివృద్ధికి ఐదు కోట్ల ఐదు లక్షల 63వేలు 29 కోట్లు పైనే అందించామని, ఏ ప్రభుత్వం చేయలేని విధంగా వైకాపా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, రామకృష్ణ, సర్పంచులు షినగం అప్పలరాజు, బిఆర్బి నాయుడు, కోరాడ ముసలి నాయుడు, రౌతు శ్రీను, బల్రెడ్డి మహేష్, డోలా ఆనంద్, రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధిత రైతులకు దాడి రత్నాకర్ పరామర్శ

విశాలాంధ్ర - కశింకోట: మిచౌంగ్ తుఫాన్ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న వరి, చెరకు పంటలను వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ గురువారం పరిశీలించారు. వరి, చెరకు పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించి పంటనష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కశింకోట మండలం ఏనుగుతుని, తీడ, చెరకాం, గొబ్బూరు, నూతనగుంటపాలెం గ్రామాల్లో దాడి రత్నాకర్ గురువారం పర్యటించారు. ఏనుగుతుని గ్రామంలో దెబ్బతిన్న రెగ్యులేటర్ గేట్లను రత్నాకర్ పరిశీలించారు. దీని మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటామన్నారు. పంట నష్టపోయిన ఏ రైతుకు పరిహారం అందలేదనే ప్రశ్న లేకుండా అందరి పంటలు నమోదుచేసి వారికి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ రామారావును రత్నాకర్ ఫోన్‌లో కోరారు. ఈ కార్యక్రమంలో

ఆయా గ్రామాల రైతులతోపాటు అందె రమణ, యాదగిరి అప్పలనాయుడు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కొలిగట్ల అప్పలస్వామి నాయుడు, చిరికి సత్యనారాయణ, మళ్ల మణి గోవి, వెన్నెల చినదేవుళ్లు, తీడ ఎంపీటీసీ దుంగల అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ పైలా దేవుళ్లు, తోపాటు వేగి దొరబాబు, కొయిలాడ నాగు, దాడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నష్ట నివారణ చర్యలు చేపట్టండి
ఎంపీపీ కోరాబు అనూష దేవి

విశాలాంధ్ర - చింతపల్లి: మిగ్ జామ్ తుఫాను కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్ట పోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అధికారులు వెంటనే నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. తన కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర (వైకాపా) ప్రభుత్వం అప్రమత్తం అయిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు టెలీ కాన్ఫరెన్స్ ల ద్వారా కలెక్టర్లను , అధికారులను అప్రమత్తం చేస్తున్నారన్నారు. ఈ తుఫాన్ ప్రభావంతో గడచిన నాలుగు రోజులుగా మన్యంలో వీస్తున్న ఈదురు గాలులకు, కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలు, కూలిన వృక్షాలు, నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్న గృహాలకు సంబంధించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలన్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ అధైర్య పడవద్దన్నారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బ తిన్న ప్రాంతాలలో ఇప్పటికే జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య కొన్ని పంచాయతీలలో, ఎంపిడిఓ ఆశాజ్యోతి కొన్ని పంచాయతీ లలో, అదే విధంగా తాను మరి కొన్ని పంచాయతీ లలో ఇతర ప్రజా ప్రతినిధులను, కొంతమంది అధికారులను వెంట బెట్టుకుని సందర్శించి పరిస్థితిని పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఆకస్మికంగా వచ్చిన తుఫాను ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు తీవ్ర నష్టం కలిగించిందని అన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో పంటలు నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందేలా సంబంధిత అధికారులు నష్ట నివారణ చర్యలు చేపట్టి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని ఆమె సూచించారు. రైతులనే గాక చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగి, అదే క్రమంలో ఈదురు గాలులు, వర్షాల ధాటికి దెబ్బతిన్న గృహాలను సైతం గుర్తించి వారికి కూడా నష్ట పరిహారం అందే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆమె సూచించారు.

గండికి సిద్ధమైన లక్ష్మీపురం పెద్ద చెరువు

విశాలాంధ్ర - చోడవరం: మిచౌంగ్ తుఫాన్ కారణంగా అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామంలో గల పెద్ద చెరువు గట్టు గండి పడనుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే అధికారులు అప్రమత్తమవ్వవలసిందిగా కోరుతున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉండడంతో ఏ క్షణానైనా గండి పడే ప్రమాదం వుందని సీనియర్లు, రైతాంగం చెబుతున్నారు. దీని వలన అన కాపల్లి పట్టణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని గ్రామస్తులు చెబుతున్నారు.

జనసేన అధినేతకు ఘనస్వాగతం

విశాలాంధ్ర- గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అయన నేరుగా విమానాశ్రయం నుండి ఎంవీపీ కాలనీ ఏఎస్ రాజా గ్రౌండ్స్‌లో జనసేన బహిరంగ సభకు బయలు దేరి వెళ్లారు. జనసేనలో గుత్తేదారు సుందరపు వెంకట సతీశ్ కుమార్ పార్టీ కండువా వేసుకోనున్నట్టు సభకు మనోహర్, నాగబాబు, జిల్లా పార్టీ నేతలు హాజరౌతారని తెలిసింది.

మధుం నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని ఖండివరం నుండి మాడుగులకు వెళ్ళే దారిలో మూసూరి వారి కల్లాల వద్ద మధుం నిర్మాణం చేపట్టాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యిరట నరసింహమూర్తి అన్నారు ఇటీవల తారు రోడ్డు వేసినప్పటికీ అక్కడ మధుమ నిర్మించక పోవడంతో గతంలో గాత ఏర్పడిందని అన్నారు. మిచంగ్ తుఫాను ప్రభావంతో తారు రోడ్డు మొత్తం పోయి భారీ స్థాయిలో గాత ఏర్పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది అన్నారు. అధికారులు స్పందించి తక్షణమే మధుమ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో జనపరెడ్డి కళ్యాణం, గెంజి దేవుళ్ళు, గెంజి సత్తిబాబు, గెంజి కొండబాబు, వెలుగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతను ఆదుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి: మిచౌంగ్ తుఫాను ప్రభావంతో వ్యవసాయ పరంగా నష్టపోయిన అన్నదాతను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెదేపా మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు అన్నారు. మండలంలోని కొత్తపాలెం పంచాయతీ వేర్ల మామిడి గ్రామంలో తన పంట పొలంలో తడిసిన వరి పనలను ఆరబెట్టుకునే పనిలో ఆయన నిమగ్నమయ్యారు. ఆరుగాలం శ్రమించి పండించిన వరి పంట తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి శ్రమించి పండించిన పంట కళ్ళముందే తడిసి పోతుండడంతో గిరి రైతులు గిలగిల లాడారన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పంట పొలాలను వైసీపీ నేతల పరిశీలన

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని దండిసురవరం గ్రామంలో వైసిపి నాయకులు మిచాంగ్ తుఫాన్ వలన నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు ఫోన్‌లో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటను తేమశాతం కొలవకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, ధర్మిశెట్టి కొండబాబు, కూరచా నారాయణమూర్తి, కోపరేటివ్ పర్సన్ ఇంచార్జ్ నందారపు రమణబాబు, మండల సచివాలయ కన్వీనర్ ఈర్లి చైతన్య, గొల్లవిల్లి స్వామినాయుడు, సర్పంచ్ కోన అర్జున తదితరులు పాల్గొన్నారు.

గాజువాక జగ్గు జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర - గాజువాక : సైకిల్‌పై వెళుతున్న భవాని భక్తుడుని లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సుమారు 55 సంవత్సరాలు వ్యక్తిగా తెలుస్తోంది. చనిపోయిన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటన స్థలంకు పోలీసులు చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి రైతును ఆదుకుంటాం: ఎమ్మెల్యే ధనలక్ష్మి

విశాలాంధ్ర - కూనవరం/ విఆర్ పురం: మిచౌంగ్ తుఫాను వలన పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని స్థానిక ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హామీ ఇచ్చారు. గురువారం కూనవరం, విఆర్ పురం మండలంలో దెబ్బతిన్న పంట పొలాలను ఆమె పరిశీలించారు. వరి, మొక్కజొన్న, పొగాకు, మిరప, మినుము తదితర పంటలు ప్రధానంగా దెబ్బతిన్నాయని, అయినప్పటికీ రైతులు అధైర్య పడవద్దని ప్రతి ఎకరానికి సర్వే చేసి ప్రతి రైతుకు రావలసిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పిటిసి గుజ్జ విజయ, జెసిఎస్ కన్వీనర్ ఆవుల మరియదాసు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: పట్టణంలో పాలిథిన్ ప్లాస్టిక్ కవర్లు వినియోగం విపరీతంగా పెరిగిందని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు అన్నారు. గురువారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాలకు మురికి నీటితో పాటు ఎక్కువగా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, పాలిథిన్ కవర్లు ఎక్కువగా కొట్టుకు వచ్చాయని దీనివల్ల చాలా మంది ఇబ్బందులు పడ్డారన్నారు. దీని ప్రకారం చూస్తే మున్సిపాలిటీలో పాలిథిన్ కవర్ల విపరీతంగా అమ్మకాలు సాగుతున్నాయని గుర్తించామని అన్నారు. ప్రతి శనివారం ఆదివారం పాలిథిన్ కవర్ల నిషేధించడానికి వీలుగా ప్రతి షాపులను తనిఖీలు ముమ్మరం చేస్తామని దీనిపై స్పెషల్ డ్రైవ్ తీసుకుంటామన్నారు.

11న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పాలకవర్గ సమావేశం డిసెంబర్ 6వ తేదీన జరగాల్సి ఉండగా మిగ్ జాం తుఫాన్ కారణంగా వాయిదా పడినందున, మరలా తిరిగి డిసెంబర్ 11వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు జివిఎంసి కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన సమావేశపు హాలు నందు నిర్వహించుటకు నిర్ణయించినట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. అయితే ఈసారి అజెండా రూపకల్పన తో మరికొన్ని అంశాలు చేర్చి 27 అజెండా అంశాలతో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ప్రధానంగా దస్ పల్లా హిల్స్ భూములపై 100 అడుగుల రహదారి విస్తరణ చేపట్టి నిర్మాణం కోసం నాలుగు అంశాలుగా విడగొట్టి నిర్మాణానికి ఈ కౌన్సిల్లో అజెండాలు తయారు చేశారు.

ఈ రహదారి నిర్మాణం పై విపక్షాలు పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతున్నాయి. జీవీఎంసీలో 655 క్లప్ వాహనాల్లో 66 రోజులకు పనిచేయడానికి లోడర్లుగా 42 సంవత్సరాల వయసు లోపల వారికి రోజుకు 450 రూపాయల చొప్పున దినసరి వేతనంతో నియమకానికి సంబంధించిన 1కోటి 98 లక్షల 42 వేల 570 రూపాయలు నిధులతో ఈ టెండర్ ను పిలిచే అంశాన్ని కౌన్సిల్ అజెండాలో చేర్చారు. ఇప్పటికే ఈ టెండర్ పై పెద్ద ఎత్తున గందరగోళం నెలకొంది క్లబ్ వాహనాల్లో కార్మికుల నియమకంలో పెద్ద ఎత్తున అవినీతి చోటుచేసుకుందని ఆరోపణలు వ్యక్తమయ్యాయి.

దెబ్బతిన్న బోట్లను పరిశీలించిన లోకనాథం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని బంగారమ్మ పాలెం గ్రామంలో వరహా, శారద నదులు కలయిక వద్ద వరద పోటు ఎక్కువ అవడంతో బుధవారం రాత్రి బోట్లు కొట్టుకుపోవడం అలాగే తాడిచెట్టు పడుకోవడంతో కొన్ని బోట్లు దెబ్బతిన్న సంఘటన జరిగింది. దీంతో గురువారం ఉదయం సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం సంఘటన స్థలానికి వెళ్లి మత్స్యకారులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన మత్స్యకారులకు తక్షణము ప్రభుత్వము నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు ఎం అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మిచౌంగ్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎం.పి.పి. కారం లక్ష్మీ, సి.పి.ఎం. జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న పంటపొలాలను పరిశీలించారు. ఎక్కడ చూసినా భారీస్థాయిలో పంటలు దెబ్బతిన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం ప్రతీ రైతుని ఆదుకోవాలని కోరారు. ఎవరికీ అన్యాయం చేయకుండా రైతులందరికీ న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, సీనియర్ నాయకులు పంకు సత్తిబాబు, సుబ్బారావు, నాళ్లరపు ప్రకాష్‌రావు, సోడి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

78 ఎకరాల పంట నష్టం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: మిచౌంగ్ తుఫాను ప్రభావం వల్ల దుంబ్రిగూడ మండలంలోని మండల వ్యాప్తంగా సుమారు 78 ఎకరాల వరి పంట నష్టం వాటిల్లిందని స్థానిక వ్యవసాయ అధికారిణి నీలవేణి తెలిపారు. తుఫాను ప్రభావం వల్ల కోత దశకు వచ్చిన వరి పంట నీట మునిగిపోవడంతో పాటు కోత కోసిన నాలుగు ఎకరాల వరి పంట పొలాల్లోనే రైతులు వదిలేసారని ఆమె తెలిపారు. నేలకొరిగిన వరి పంటను వరద నీరు దారి మళ్లించి రైతులు జాగ్రత్తలు పాటించారు. పది ఎకరాల రాగి పూర్తిగా తుడుచుకుని పోయిందని తెలిపారు. వంట నష్ట నివారణ చర్యల్లో భాగంగా సర్వే చేస్తున్నామని బాధిత గిరి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పేర్కొన్నారు.

11 నుండి సచివాలయ సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో గల సచివాలయాల సిబ్బందికి, గ్రామ వాలంటీర్లకు ఈనెల 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో వెలుగు కార్యాలయంలో నాలుగు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.కిరణ్ కుమార్ ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. మిచౌంగ్ తుపాన్ కారణంగా వాయిదా పడ్డ శిక్షణా కార్యక్రమం సోమవారం నుండి యదావిధిగా జరుగుతుందన్నారు. ఈ విషయంపై సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్ల విధివిధానాలు సర్వీస్ నిబంధనలు విధానాలపై వివరిస్తారని ఆయన పేర్కొన్నారు. సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు అందరూ శిక్షణలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - జీకేవీధి: మిచౌంగ్ తుపాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులు పంట నష్టపరిహారం చెల్లించాలని మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణ డిమాండ్ చేశారు. గురువారం ఆమె మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నీటమునిగాయన్నారు. వరి, రాజుమా, మినుములు తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, కావున ప్రభ/త్వం అధికారులు స్పందించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సెమినార్లు

విశాలాంధ్ర - మల్కాపురం : సెయింట్ ఆన్స్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహించిన వివిధ సెమినార్లు ఉత్సాహంగా కొనసాగాయి. నాయకత్వంపై, విపత్తుల నిర్వహణపై, సామాజిక సేవపై, పర్యావరణ పరిరక్షణపై, న్యాయంపై, రాజ్యాంగంపై వివిధ తరగతుల వారికి సదస్సులను నిర్వహించడం జరిగింది. ఈ

సదస్సులో భాగంగా పలువురు విద్యార్థినులు తమ అధ్యయన పత్రాలను సమర్పించారు. మరి కొందరు బృంద చర్చలను చేసి, తమ అభిప్రాయాలను తెలియజేశారు. ప్రతిభ కనబరిచిన వారికి రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మరియు వై.అనసూయదేవి ప్రశంసా పత్రాలను, బహుమతులను అందజేసి అభినందించారు. ఇటువంటి సదస్సుల వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి బయటపడుతుందని వారు అన్నారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు.

లిషియస్ రెడ్ హాట్ డీల్స్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: లిషియస్ డిసెంబరు' నెల ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని పలు విభిన్న తరహా వంటకాలు అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. మాంసాహారానికి సంబంధించి ఈ సీజన్‌లో లభించే స్పెషల్స్ నుంచి ట్రీట్‌ల వరకు ఆహ్లాదకరమైన ఆఫర్‌లు ఉన్నాయన్నారు. ఇంతకన్నా మెరుగైన ఆఫర్లు ఉండవని అనుకుంటున్న సమయంలోనే, ఈ ప్రతిపాదనను మరింత మెరుగ్గా చేసే రెడ్ హాట్ ఫెస్టివ్ డీల్స్ ఉన్నాయన్నారు. నెల రోజుల పాటు జరుపుకునే వేడుక, ఈ లిషియస్ డిసెంబర్ ప్రతిఒక్కరికీ ఏదో ఒకటి ఉంటుందనీ ఇప్పుడు మీకు ఇష్టమైన వాటిని లిషియస్ యాప్ లేదా వెబ్‌సైట్‌లో ఆర్డర్ చ చేయాలని కోరారు. లిషియస్ నెలను టేకోవర్ చేయడం, దానిని 'లిషియస్ డిసెంబరు' తో ఆహ్లాదకరమైనదిగా మార్చడంపై బ్రాండ్-లిషియస్ ఉపాధ్యక్షుడు సంతోష్ హెగ్డే మరిన్ని ఉత్పత్తులపై వివరాలు వెల్లడించారు.

సంక్షేమ భవనంగా

ప్రెస్‌క్లబ్‌ను తీర్చిదిద్దుతాం

వీజేఎఫ్ ఉపాధ్యక్ష అభ్యర్థి పి.రామకృష్ణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో గెలుపొందాక తమ కార్యవర్గం ప్రెస్‌క్లబ్‌ను పాత్రికేయుల సంక్షేమ భవనంగా తీర్చి దిద్దుతామని వీజేఎఫ్ ఉపాధ్యక్షుడుగా పోటీ చేస్తున్న విశాలాంధ్ర దిన పత్రిక బ్యూరో చీఫ్ పి.రామకృష్ణ అన్నారు. గురువారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఉపాధ్యక్ష పదవికి అనేకమంది జర్నలిస్టు మిత్రులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారి ప్రభాకర్ శర్మకు నామినేషన్ పత్రాలు అందజేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తానని, జర్నలిస్టులందరికీ బీమా సౌకర్యం కల్పిస్తామని, అవినీతికి తావులేని పాలన అందిస్తామని తెలిపారు. కొత్త కార్యవర్గం ఎన్నికైన వెంటనే అర్హులైన వారందరికీ ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వం కల్పిస్తామన్నారు. జర్నలిస్టుల పిల్లలందరికీ 50 శాతం స్కూల్స్‌లో ఫీజు రాయితీ కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న అభ్యర్థి ఆర్.రామచంద్రరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె. చంద్రమోహన్, స్థానిక పత్రికల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మనభూమి సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు బంగారు అశోక్, ఆర్ బంటయ్యా, ఎర్రయ్య రెడ్డి, కసిరెడ్డి రమణ, సోమిరెడ్డి హరి, బాల ప్రసాద్, పివి రమణమూర్తి, రౌతు నాగరాజు, సిత్తి శ్రీనివాస్, చింతాడ వరప్రసాద్, తనికెళ్ల సంతోష్ కుమార్, ప్రకాష్, నేమాల అనిష్ కుమార్, గరికిన ఎల్లాజీ, మౌలానా, మెట్ట కృష్ణారావు, శ్రీనివాసరావు, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతి నిధులు రవి, నిజం శ్రీను, సీనియర్ సబ్ ఎడిటర్ ధవళేశ్వరం రవికుమార్, మధురవాడ జర్నలిస్టులు రామనాయుడు, పొట్నూరు రాము, పిల్ల విజయకుమార్, గాజువాక జర్న లిస్టులు కలం పోరాటం వాసు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతి నిధులు విస్సాకుమార్, కమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి మండలంలో గత మూడు రోజులుగా విపరీతంగా కురుస్తున్న వర్షాల వలన కాశీ పట్నం గోస్తనీ నదిలో ప్రమాదంపై ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సుజాత సాల్మన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయా కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతులకు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ఉధృతంగా ప్రవహిస్తున్న నదిలో ప్రమాదవశాత్తు మరణించిన సీతపాడు గ్రామస్తులు గెమ్మెల కుమార్, గెమ్మెల లక్ష్మి (అంగన్వాడి టీచర్), మిరియాల కమల మరణించడం అత్యంత బాధాకరం అన్నారు. మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. తక్షణమే సహాయం చేయ్యాలన్నారు. ప్రతీ కుటుంబానికి రూ. 25లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి అంగన్వాడీ టీచర్ కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

తుఫాన్‌కు మృత్యువాత చెందిన పశువులు

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని మిచౌంగ్ తుపాను ప్రభావంతో దుక్కటి పశువులు మృత్యువాతకు గురికాగా నివాస ఇల్లు కూలిపోయాయి. దీనితో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించే ఆదుకోవాలని ఎన్ఆర్ పురం సర్పంచ్ బద్నాయన సన్నమ్మ, మాజీ సర్పంచ్ బి.రామయ్యలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా మండలంలో కురిసిన తుఫాను కారణంగా సిమ్మిడివలస గ్రామానికి చెందిన కోటపర్తి, జోగయ్యకు చెందిన రెండు దుక్కిటెద్దులు అలాగే కోటపర్తి, గంగులు ఒకటి, చింతకాయల గంగుల ఒకటి పశువులు మృతిచెందాయని అలాగే సోమ్మెల, జోకులు, గుద్దెల, అప్పలనాయుడు చెందిన ఇల్లులు తుపాను కారణంగా దెబ్బతిన్నా యని దీనిపై సంబంధిత మండల అధికారుల దృష్టికి సమాచారం అందించడం జరిగిందని తక్షణమే వారిని గుర్తించి పరిహారం చెల్లించాలని వారు కోరారు.

జీకేవీధిని కరువు మండలంగా ప్రకటించండి

విశాలాంధ్ర - జీకేవీధి: జీకేవీధి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని జీకేవీధి మండల అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు, మిచౌంగ్ తుపాన్‌తో మండలంలోని 16 పంచాయతీల్లో వరి, మినుములు, రాజుమా, చిక్కుళ్లు, రాగులు, సామల పంటలు తీవ్రంగా నష్టపోయా యన్నారు. కావున మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, ఎంపిటిసి అంపురంగి బుజ్జిబాబు, బిజెపి జిల్లా నాయకులు కాకూరు శేఖర్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు, బిజెపి మండల ప్రెసిడెంట్ వనపాల జోగిరాజు, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కిలో చిరంజీవి, టిడిపి మండల యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, గెమ్మెలి రఘునాథ్, వంతల టిష్‌బాబు. పాంగి లక్ష్మణ్, గెమ్మెలి సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని బీఆర్టీఎస్ పనులు చేయాలి

విశాలాంధ్ర -సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ సింహాచలం బీఆర్టీఎస్ పనులు మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (బిఆర్‌టిఎస్) దశాబ్దాల నాటి పెండింగ్ పనులను ఇటీవల పలు గందరగోళం మధ్య ప్రారంభించటం జరిగిన సంగతి పాఠకులకు విదితమే. జివిఎంసి సమయం ఇవ్వకుండా భవనాలను కూల్చివేయడం ప్రారంభించింది. సింహాచలం సమీపంలోని పాత ఆడివవరం-గోశాల మధ్య రెండు కిలోమీటర్ల పొడవునా పూర్తికాకపోవడంతో రహదారి ఇటీవల వరకు అసంపూర్తిగా ఉంది. అసంపూర్తిగా సాగిన కారణంగా ఇది అధికారికంగా ప్రారంభించబడనప్పటికీ, ప్రస్తుతం 100 అడుగుల రహదారి నెట్‌వర్క్‌ను ప్రజలు ఉపయోగిస్తున్నారు. విశాఖపట్నంను సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిఆర్‌టిఎస్ పనులను పూర్తి చేయాలనుకుంటున్నది వాస్తవం, ఇది విశ్వవ్యాప్త రూపం కలిగిన ఏకైక నగరం విశాఖపట్నంలో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచడమే అత్యంత ప్రాధాన్యత, అని భీమునిపట్నం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు, అయితే మాస్టర్ ప్లాన్ ప్రకారం మొత్తం రోడ్డు వెడల్పు 200 మీటర్లు అని రోడ్డు మధ్యనుండి రెండు ప్రక్కల 60 అడుగులు అంటే ఒక్కో ప్రక్క 30 అడుగులు పెంచవచ్చునని స్థానికు అనుకుంటున్నారు.

అలా కాకుండా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ప్రముఖ పుణ్యక్షేత్రంను తాకుతూ మెట్రో రైల్ ప్రాజెక్ట్ కూడా వచ్చే అవకాలు ఉన్నాయి కనుక మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ వెడల్పు చేయాలనీ, పనిలో పనిగా విడతలు విడతలు గా రోడ్డు విస్తరణ పనులు చేసే బదులు ఇప్పుడే పూర్తి నష్టపరిహారం చెల్లించి, టీడీఆర్ లు అందజేసి బిఆర్‌టిఎస్ పనులు సంపూర్ణం చేస్తే బాగుంటుందని, ఇందువలన ప్రభుత్వానికి పేరుతో పటు వచ్చే ఎన్నికల్లో స్థానికుల నుండి మంచి స్పందన వస్తుందని స్థానికులు , భక్తులు , వాహన చోదకులు అంటున్నారు.

మందుబాబులకు జరిమానా

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం త్రాగి వాహనాలు నడిపిన 65 మందికి గురువారం భీమిలి 15వ ఎడిషనల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ జి.విజయలక్ష్మి మందుబాబులకు ఒక్కో మనిషికి వెయ్యి రూపాయలు చొప్పున 65000 అపరాధ రుసుం విధించింది. అలాగే పరివర్తన కార్యక్రమంలో భాగంగా ముద్దాయిలందరితో భీమిలి ఏఎంజీ పాఠశాల, ఇండోర్ స్టేడియం పరిసరాలను శుభ్రం చేయమని ఆదేశాలు జారీ చేయడంతో మందుబాబులు పరిసరాలు శుభ్రం చేశారు.

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - యస్.రాయవరం: తుఫాన్ నేపథ్యంలో వరాహ నది వరద రావడంతో నీట మునిగిన పంట పొలాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.మోహన్‌రావు పరిశీలించారు. గురువారం మండలంలోని వాకపాడు, ధర్మవరం తదితర గ్రామాల్లో పంటపొలాల వద్దకు వెళ్లి పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడడం జరిగింది. పంట పొలాల్లో నీరు బయటకెళ్ళిన తర్వాత వరి పంటపై వ్యవసాయ శాఖ అధికారులు సూచించే విధంగా ఉప్పు ద్రావణం పిచికారి చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి డివిజన్ ఏడీ ఆర్.రవి ప్రకాష్, మండల వ్యవసాయ శాఖ అధికారిణి సౌజన్య, రైతులు ఆర్‌బీకే కార్యదర్శులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని సాగర్ సిమెంట్స్‌లో పనిచేస్తున్న కార్మికుడు ఓమ్మి శ్రీనివాసరావు తన పని పూర్తి చేసుకుని యింటికి వెళ్తున్న సమయంలో మంగళవారం రాత్రి ప్రమాదానికి గురై మరణించిన కార్మికుని కుటుంబాన్ని గురువారం సీఐటీయూ నాయకులు దాకారాపు శ్రీనివాసరావు, ఆర్.శంకర్ పరామర్శించారు. మృతునికి భార్య - సత్యవతి, కుమార్తె - జనని, కుమారుడు - వెంకటేష్, తల్లి - కోటమ్మ వున్నారు. కుటుంబాన్ని పోషిస్తున్న వ్యక్తి అకాల మరణం చెందడం వలన యిప్పుడు ఎలా బ్రతకాలో అని విలపిస్తున్నారు. మృతుని కుటుంబాన్ని యాజమాన్యం ఆదుకోవాలని కోరారు.

రైతులను పరామర్శించిన పైలా

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని వరహాపురం గ్రామంలో టీడీపీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంట నాశనం అయిందని ఒక ఎకరా వరి చెరువుకు 30వేయి అపరాలకు 15 వేల రూపాయలు చొప్పున రైతులకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరపు కొండబాబు, రెడ్డి సన్యాసినాయుడు, రెడ్డి రాము, దర్మిశెట్టి వరహాలనాయుడు, తాటికొండ దేవు దునాయుడు, గొల్లి గణేష్, పాతాలం మహేష్, పాతాళం నాగసత్యనారాయణ, రాకోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలంలో తుఫాను ప్రభావం వల్ల నేలకొరిగిన మిర్చి తోటలను, తడిసిన పత్తి తోటలను పురుషోత్తపట్నం వైఎస్ఆర్ సీపీ ముఖ్య నాయకులు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి, దామెర్ల రేవతి, బారెడ్డి నరేందర్ రెడ్డి పరిశీలించారు. సంబంధిత, రైతులతో మాట్లాడి, బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు.

13 వరకు అమెజాన్ ఫ్యాషన్ ఉత్పత్తులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అమేజాన్ ఫ్యాషన్ వ తమ 13వ ఎడిషన్ రిఫ్రెష్ సేల్ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. డిసెంబర్ 8 నుండి 13 వరకు, ఈ ఆరు రోజుల షాపింగ్ లో ఫ్యాషన్ బ్రాండ్స్ యైన వాన్ హ్యూసెన్, వీరో మోడా, లెవీస్, ఆడిడాస్, ప్యూమా, ఫాసిల్, టైటాన్, అమెరికన్ టూరిస్టర్, మోకోబర, గివా, జెనీమ్, లాక్మే, లోరియల్ పారిస్, ఫారెస్ట్ ఎసన్షియల్స్, ద బాడీ షాప్ మరియు ఇంకా ఎన్నో బ్రాండ్స్ విస్తృత శ్రేణి పై ఆకర్షణీయమైన డీల్స్ మరియు ఆఫర్స్ ను వాగ్దాం చేస్తుందన్నారు.